# దేవీ శరన్నవరాత్రోత్సవాలు షురూ

రామగిరి, అక్టోబర్ 15: దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. ఆయా ప్రాంతాల్లో మండపాలు, ఆలయాల్లో అర్చకుల మంత్రోచ్ఛరణలతో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించారు. యువత, భక్తులు భవాని దీక్షలను ఆచరించారు. తొలి రోజు అమ్మవారు శైలపుత్రి, ఆదిలక్ష్మి రూపంలో అమ్మవారు దర్శనమివ్వడంతో భక్తులు పరవశించి పోయారు.


నల్లగొండ : రాక్‌హిల్స్ కాలనీ రోడ్డు నంబర్.5లో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద పూజల్లో పాల్గొన్న భక్తులు


మిర్యాలగూడ టౌన్ : ముత్తిరెడ్డికుంటలో ఊరేగింపుగా అమ్మవారి విగ్రహాన్ని తీసుకెళ్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు


మిర్యాలగూడ టౌన్ : వివిధ దేవతా రూపాలతో నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా తీసుకెళ్తున్న రెడ్డికాలనీ ఉత్సవ కమిటీ సభ్యులు


చింతపల్లిలోని రాజరాజేశ్వరి ఆలయంలో దుర్గామాతకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు


నకిరేకల్ మండలం చందుపట్లలో దుర్గాదేవి విగ్రహానికి పూజలు చేస్తున్న వివేకానంద యువజనమండలి ప్రతినిధులు


చిట్యాలలో..


నల్లగొండ : తులసీ నగర్‌లో..


త్రిపురారం: నీలాయిగూడెంలో పూజల్లో పాల్గొన్న మహిళలు


కట్టంగూర్: లక్ష్మీనారాయణ స్వామి ఆలయం వద్ద

## వైభవంగా అటుకుల బతుకమ్మ

రామగిరి, అక్టోబర్ 15: బతుకమ్మ సంబురాల్లో భాగంగా రెండో రోజు ఆదివారం అటుకుల బతుకమ్మను అందంగా పేర్చి వివిధ ప్రాంతాలలో ఆడిపాడారు. దీంతో ఆ ప్రాంతాలు తెలంగాణ సంస్కృతికి జీవం పోసినట్లుగా దర్పణమిచ్చాయి. సంప్రదాయ వస్త్రాలను ధరించి బతుకమ్మలతో తరలి రావడంతో ఆ ప్రాంతాలు సందడిగా మారాయి.అనంతరం ఆయా గ్రామాల్లోని సమీపంలోని చెర్వులు, కుంటలు, వాగుల్లో బతుకమ్మను వదిలిపెట్టారు.

## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు :ఎస్ఐ లచ్చిరెడ్డి

నాంపల్లి,అక్టోబర్ 15 : ఎన్నికల కోడ్ అమలవుతున్న నేపథ్యంలో నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ లచ్చిరెడ్డి అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ బెల్ట్ షాపులను నడపరాదని , రాత్రి పది దాటితే ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆస్తుల పై వాల్ పెయింటింగ్, పోస్టర్లు అంటించరాదన్నారు. వాట్సాప్ గ్రూపుల్లో ఇతరులకు ఇబ్బంది కలిగించే వార్తలు వస్తే ఆ గ్రూపు అడ్మిన్ పైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## ఇరుగంటి పల్లిలో వైద్యశిబిరం

నల్లగొండ సిటీ, అక్టోబర్ 15 : కనగల్ మండలం ఇరుగంటి పల్లి గ్రామంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మొబైల్ మెడికల్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. పల్లెకు పోదాం చలో చలో అనే కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన శిబిరంలో 300 మందికి పరీక్షలు చేసి మందుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదయ్య ,రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ పుల్లారావు ,వైద్యులు అనితారాణి ,రాజేశ్వరి, ప్రవీణ్, పద్మ, శ్రీనివాస్, మనోహర్, వినోద్, అవని, ప్రభాకర్‌రెడ్డి, నర్సిరెడ్డి, సరస్వతి, రాములు, సదామ్ పాల్గొన్నారు.


అభివాదం చేస్తున్న తెలంగాణ ఎరుకలి సంఘం నాయకులు

## బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎరుకలకు పెద్దపీట

● తెలంగాణ ఎరుకలి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ

బొడ్రాయిబజార్, అక్టోబర్ 15 : రాష్ట్రంలో ఎరుకలను గుర్తించి వారి సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలంగాణ ఎరుకలి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ అన్నారు. ఆదివారం స్థానిక మిర్చి యార్డులో ఏర్పాటు చేసిన ఎరుకల సాధికార పథకం ఆత్మీయ సమ్మేళనానికి ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట ప్రభుత్వం ఎరుకలను గుర్తించి పందుల పెంపకం ప్రాసెసింగ్, విలువ జోడింపు, మార్కెటింగ్ సమగ్ర అబివృద్ధి కోసం కొత్త పందుల పెంపకం విధానాన్ని అమలు చేయడానికి జీఓ జారీ చేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఎరుకల సంఘం నల్లగొండ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లగొండ వీరన్న, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయిపురం వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి బండమిది యల్లయ్య, ఉపాధ్యక్షులు నల్లగొండ రాజు, కోనేటి అంజయ్య, తిరుపతిరావు, సుల్తాన్ నరేశ్, అంగడి ఉపేందర్, జిల్లా కార్యదర్శులు దశరథ, కృష్ణ, వెంకన్న, రాయిపూడి కాటమరాజు, ఉపేందర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, వెంకటేశ్వర్లు, శ్రీరామ్ రామ్మూర్తి, సోములు, రాంబాబు పాల్గొన్నారు.

## మట్టపల్లిలో ముగిసిన పవిత్రోత్సవాలు

మఠంపల్లి, అక్టోబర్ 15 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంలో వైఖానస శాస్త్రానుసారం చేపట్టిన పవిత్రోత్సవాలు ఆదివారంతో ముగిసాయి. పవిత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం అగ్ని ఆరాధనలు, పూర్ణాహుతి, పవిత్ర విసర్జనోత్సవములు,

సప్తదశకుంభారోపణం, శాంతి కల్యాణం పూజా కార్యక్రమాలను ఖమ్మం జిల్లా ముత్తారం గ్రామానికి చెందిన బొర్రా వాసుదేవాచార్యులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఆచార్య సన్మానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్,

ఈఓ సిరికొండ నవీన్, తూమాటి శ్రీనివాసాచార్యులు, రామాచార్యులు, బ్రహ్మాచార్యులు, పద్మనాభాచార్యులు, బదిరీనారాయణాచార్యులు, లక్ష్మీ నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, దేవస్థాన పాలకమండలి సభ్యులు కుమ్మరికుంట్ల వెంకటనారాయణ, మన్నెం శేషిరెడ్డి, కండె వెంకటేశ్వర్లు, చల్లా ప్రకాశ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల తనిఖీల్లో రూ. 3.04 కోట్లు స్వాధీనం


వాడపల్లి వద్ద స్వాధీనం చేసుకున్న నగదును పరిశీలిస్తున్న ఎస్పీ అపూర్వరావు

నల్లగొండ సిటీ, అక్టోబర్ 15: ఎన్నికల కోడ్ అములులో ఉన్న నేపథ్యంలో జిల్లాలో భారీగా నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ అపూర్వరావు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. మాడ్గులపల్లి టోల్ గేట్ వద్ద తనిఖీలు చేస్తుండగా ఓ కారు నిలుపకుండా వెళ్లింది. దాంతో పోలీసులను మిర్యాలగూడ డీఎస్పీకి సమాచారమివ్వడంతో ఆయన మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు అప్రమత్తం చేశారు. అక్కడ కూడ కారు ఈదులగూడెం సిగ్నల్స్ వద్ద కూడా నిలుపకుండా వెళ్లింది. మరింత అప్రమత్తమైన పోలీసులు వాడపల్లి అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద ఎస్ఐ రవికుమార్, క్రాంతికుమార్ భారీకేడ్లను ఏర్పాటు చేసి వాహనాన్ని అదుపులో తీసు కొని తనిఖీలు చేశారు. కారు సీటు కింద రహస్యంగా అరలు ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. అందు లో రూ. 3.04 కోట్లు ఉండడంతో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ ప్రాంతానికి చెందిన విపుల్‌కుమార్ ,అమర్‌సిన్హ్‌జాలాలను అరెస్ట్ చేసి వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో ఎన్నికల షెడ్యూల్ విడుదలైన ప్పటి నుంచి ఇప్పటి వరకు రూ.9.13 కోట్లు సీజ్ చేసినట్లు చెప్పారు. సమావేశంలో మిర్యాల గూడ డీఎస్పీ వెంకటగిరి, ఇన్ స్పెక్టర్లు నర్సింహారావు పాల్గొన్నారు.

## మర్రిగూడలో రూ.6 లక్షలు సీజ్

మర్రిగూడ,అక్టోబర్ 15 : ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పోలీసులు విస్తృతంగా తనిఖీ చేస్తున్నారు. ఈ తనిఖీల్లో సరైనా ఆధారాలు లేకుండా తరలిస్తున్న భారీ నగదును పోలీసులు పలు ప్రాంతాల్లో ఆదివారం పట్టుకున్నారు. మర్రిగూడ మండలం సరంపేట ఎక్స్ రోడ్డు వద్ద చండూరు నుంచి వస్తున్న ట్రాలీ వాహనాన్ని తనిఖీ చేయగా రూ.6 లక్షల నగదు పట్టుకున్నారు. వాహనంలో ఉన్న మండల వెంకన్న, కిలారి రామలింగయ్య వద్ద నగదుకు సంబంధించి ఎలాంటి ధ్రువపత్రాలు లేకపోవడంతో సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.